జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

శుక్రవారం | 28-3-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 293 పేజీలు: 4 వెల : రూ.7

# టేకు దొంగలు.. ఇంటి దొంగలే!



* ఎచ్చెర్ల అటవీ శాఖ పరిధిలో జోరుగా కలప అక్రమ దందా
* 'వార్త' కథనాలతో అప్రమత్తమైన అధికారులు
* సమాచారమిచ్చి రాత్రికి రాత్రి దుంగలు తరలింపు
* సెక్షన్ అధికారుల పనేనని అనుమానం
* యథేచ్ఛగా లారీల్లో తరలుతున్న కలప
* చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు

**శ్రీకాకుళం, మార్చి 27 (వార్త):** ప్రభుత్వం కోట్లాది రూపాయాలు ఖర్చు చేసి చెట్లను నాటుతుంటే, మరోవైపు కొందరు అక్రమంగా చెట్లను కొట్టేస్తూ కలపను తరలిస్తున్నారు. చెట్లను సంరక్షించాల్సిన అధికారులే నిర్లక్ష్యం వహించడంతో కలప వ్యాపారం జోరుగా సాగుతోంది. పొలాల్లోని కలప అనుమతి లేకుండా తరలిపోతుండగా, అడవుల్లో అయితే దొంగచాటుగా చెట్లను నరికేస్తున్నారు. ఇటీవల 'వార్త'లో కథనాల నేపథ్యంలో ఎచ్చెర్ల ప్రాంతంలో రూ.కోట్ల విలువ చేసే టేకు దుంగలను అక్రమంగా నిల్వ చేసినట్లు అధికారులు గుర్తించారు. అయితే, ఈ సమాచారం మీడియాలో వెలుగు చూసిన తర్వాతే చర్యలు తీసుకున్నారు. కనిపిస్తే దొంగ, లేదంటే దొర అన్నట్లుగా అక్రమంగా కలపను తరలిస్తున్నారు. కలప పట్టుబడినప్పటికీ ఎలాంటి కేసు నమోదు చేయకపోవడం గమనార్హం. పైగా, "రేపు లేదా ఎల్లుండి దాడులు చేస్తాం" అంటూ ఊదరగొట్టిన అధికారులు, చివరికి కొంత సమయం ఇచ్చి దుంగలను మాయం చేసేలా సహకరించారు.

## యథేచ్ఛగా తరలుతున్న కలప

శ్రీకాకుళం ఫారెస్ట్ రేంజ్ పరిధిలో అనుమతి లేకుండా అడవుల్లోనే కాకుండా, పొలాల్లోనూ కలప నరికివేత ఉధృతంగా సాగుతోంది. విలువైన టేకు, ఇప్ప, మద్ది, నాగోరు, బిట్లు వంటి చెట్లను రాత్రికి రాత్రి తరలిస్తున్నారు. పట్టపగలే వివిధ ప్రాంతాల నుంచి లారీల్లో కలప అక్రమ రవాణా సాగుతోంది. ప్రభుత్వం నిబంధనలు ఉల్లంఘించి అక్రమ వ్యాపారం చేస్తున్నా, అధికారులు కనుసన్నల్లో ఉండి పట్టించుకోకపోవడం గమనార్హం. నిత్యం 10 నుంచి 15 లారీలు ఈ ప్రాంతం నుంచి కలపను తరలిస్తున్నట్లు సమాచారం. అధికారులను ప్రసన్నం చేసుకోవడానికి కొన్ని వాహనాలను పట్టుకుని కేసులు నమోదు చేసినట్లు నటిస్తున్నారు.

## లక్షల్లో మామూళ్లు..

అటవీ ఉత్పత్తుల అక్రమ రవాణా యథేచ్ఛగా కొనసాగుతోంది. అక్రమార్కులు కలప వ్యాపారులకు అనుకూలంగా వ్యవహరించేందుకు ప్రతి లారీకి రూ.20,000 నుంచి రూ.30,000 వరకు మామూళ్లు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇంకా ఎక్కువగా కట్టెకోత మిషన్ యజమానుల నుంచి నెలకు రూ.30,000 వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. వ్యవసాయ పొలాల్లోని చెట్లను నరకాలంటే అనుమతి అవసరమైతే, ఇక్కడ మాత్రం ఎటువంటి నియమ నిబంధనలూ పట్టించుకోవడం లేదు. అటవీ శాఖలోని బీట్ ఆఫీసర్, ఎఫ్ఎస్‌వో, ఎఫ్ఆర్‌వో, ఇతర ఉన్నతాధికారుల వరకు మామూళ్ల వ్యవస్థ బలంగా కొనసాగుతున్నట్లు సమాచారం. అడవులను రక్షించాల్సిన అధికారులే అక్రమాలకు పాల్పడటం సంచలనంగా మారుతోంది. స్వాధీనం చేసుకున్న కలపను సైతం పక్కదారి పట్టించడం ఈ శాఖలో అవినీతి పరాకాష్ఠగా నిలుస్తోంది. ఒక బీట్‌లో పట్టుబడిన కలపను మాయం చేసి, మరో బీట్‌లో కొత్తగా స్వాధీనం చేసుకున్నట్లు ప్రదర్శించే ఘటనలు జిల్లాలో మామూలయ్యాయి. ఇందుకు ఫరీద్‌పేటలో ఉన్న అక్రమ నిల్వలే పెద్ద ఉదాహరణ.



# వీరగున్నమ్మపురం కేజీబీవీ విద్యార్థినులకు.. అస్వస్థత

* ఫుడ్ పాయిజనింగ్ అనుమానం * హరిపురం సీహెచ్సీకి తరలింపు
* విద్యార్థినులను పరామర్శించిన అధికారులు, ప్రజాప్రతినిధులు



**మందస, మార్చి 27(వార్త):** మందస మండలంలోని వీరగున్నమ్మపురం సమీపంలో గల కస్తూరిభాగాంధీ బాలికల విద్యాలయంలో పలువురు విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. ఫుడ్ పాయిజినింగ్ జరిగిందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అస్వస్థతకు గురైన విద్యార్థినిలను హుటాహుటిన హరిపురం సీహెచ్సీకి తరలించి, వైద్యం అందించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినిలను ఎంఈఓ ఎం.లక్ష్మణరావు, తెలుగుదేశం పార్టీ మందస మండల అధ్యక్షుడు భావన దుర్యోధన, దాసరి తాతారావు, లబ్బ రుద్రయ్య, భైరిశెట్టి గున్నయ్య, ముడిమించి నవీన్కుమార్, అధికారులు గురువారం పరామర్శించి, పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. సుమారు 20 మంది విద్యార్థినులు వాంతులు, విరోచనాలు, కడుపునొప్పితో బాధ పడుతున్నట్టు తెలుస్తోంది. తహసీల్దార్ హైమావతి, ఎస్ఐ కె.కృష్ణప్రసాద్, ఎంఈఓ ఎం.లక్ష్మణరావు, డిప్యూటీ డీఎంహెచ్‌వో మేరీ, ఫుడ్ ఇన్స్పెక్టర్ శ్రీరాములు విద్యాలయాన్ని సందర్శించి, పరిస్థితులను తెలుసుకుని విచారణ చేపట్టారు. మందస పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ మద్దిల సంపత్రావు, సిబ్బంది వైద్య సేవలు అందించారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## డ్రోన్ కెమెరాలతో పోలీసుల నిఘా



**భామిని, మార్చి 27(వార్త):** భామినిలో నిర్వహిస్తున్న వారపు సంతలో నేరాలు నివారణకు డ్రోన్ కెమెరాలతో చర్యలు చేపట్టినట్లు బత్తిలి పోలీస్ స్టేషన్ ఎస్ఐ డి.అనిల్ కుమార్ గురువారం తెలిపారు. పార్వతీపురం జిల్లా %వ్రా% ఎస్.వి.మాధవ్ రెడ్డి ఆదేశాలు మేరకు ఈ చర్యలు చేపట్టినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. దొంగతనాలతో పాటు నేరాలుకు దూరంగా ఉండాలన్నారు. ఎవరు ఎటువంటి నేరాలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

# ఓబీసీల్లో ఐదు కులాల చేర్పునకు రామ్మోహన్‌నాయుడు కృషి

**-సామాజిక న్యాయ శాఖా మంత్రితో**

**ఆయా కుల సంఘాల నేతలతో కలిసి భేటీ**



**న్యూఢిల్లీ, మార్చి 27(వార్త):** ఆంధ్రప్రదేశ్‌లోని శిష్టకరణం, కళింగ కోమటి, తూర్పు కాపు, సోండీ, అరవల కులాలను కేంద్రీయ వెనుకబడిన వర్గాల (ఓ బి సి) జాబితాలో చేర్చాలని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు నిరంతరం కృషి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో జాతీయ వెనుకబడిన వర్గాల కమిషన్ (ఎన్ సి బి సి) ఇప్పటికే సిఫారసు చేసినప్పటికీ, సామాజిక న్యాయ శాఖ నిర్ణయం తీసుకోకపోవడంతో ఈ అంశం ఇంకా పెండింగ్‌లోనే ఉంది. గురువారం కేంద్ర సామాజిక న్యాయ శాఖామంత్రి బి. వీరేంద్ర కుమార్‌తో పార్లమెంట్ హాల్‌లో ప్రత్యేక భేటీ ఏర్పాటు చేయడం, రాష్ట్ర రాజకీయ చరిత్రలో కీలకమైన ఘట్టంగా మారింది.

**ఐదు కులాలను ఒక్కతాటిపైకి తెచ్చి...**

ఈ ఐదు కులాలకు చెందిన కులసంఘాల నేతలు ఇప్పటికే ఢిల్లీకి చేరుకుని, కేంద్రమంత్రిని కలిసి తమకు కేంద్ర ఓబీసీ హోదా కల్పించాలని వినతిపత్రం సమర్పించారు. ఓబీసీ జాబితాలో చేర్చాలని ఈ ఐదు కులాలను ముందుకు తెచ్చి, ఒకే తాటిపై, కలిసికట్టుగా అందరిని ఒకే వేదికపై తీసుకువచ్చి, పని వేగంగా జరిగేలా రామ్మోహన్ నాయుడు చేస్తున్న కృషి తన రాజకీయ నైపుణ్యాన్ని చాటుతోంది.

**వెనుకబడిన వర్గాలకు న్యాయం చేయాలని**

ఈ కులాలకు కేంద్ర ఓబీసీ హోదా లభిస్తే, విద్య, ఉపాధి, సంక్షేమ పథకాల లబ్ధి పెరిగి, ఆర్థికంగా ముందుకు వెళ్లే అవకాశముంటుంది. ప్రత్యేకించి, ఈ ఐదు కులాలకు బీసీ హోదా ఉత్తరాంధ్రకే పరిమితం కావడం, కానీ ఇతర ప్రాంతాల్లో అదే గుర్తింపు లేకపోవడం వంటి అసమానతలను తొలగించాలని రామ్మోహన్ నాయుడు డిమాండ్ చేస్తున్నారు.

**చరిత్రకెక్కేలా..**

ఈ ఐదు కులాల కోసం రామ్మోహన్ నాయుడు చరిత్రాత్మక పాత్ర పోషించనున్నారని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇప్పటికే జాతీయ బీసీ కమిషన్ ముందు శ్రీకాకుళం ప్రాంతంలోని వెనుకబడిన కులాలకు న్యాయం చేయాలని రామ్మోహన్ నాయుడు పోరాడిన సందర్భాలున్నాయి. ఈ కృషి ఫలిస్తే రామ్మోహన్ నాయుడు ఓబీసీ హోదా కోసం పోరాడిన నేతగా చరిత్రలో నిలిచిపోనున్నారు.

# వ్యవసాయంలో ఎరువుల మోతాదు తగ్గించండి



**శ్రీకాకుళం, మార్చి 27(వార్త):** శ్రీకాకుళం రైతు శిక్షణ కేంద్రం మీటింగ్ హాల్ నందు వ్యవసాయ వర్తకులకు దేశి (వ్యవసాయ విస్తరణ సేవకే ఉత్పాదక వర్తకులకు సేవాయోగ్యత శిక్షణ) 6వ బ్యాచ్ శిక్షణను శ్రీకాకుళం జిల్లా వ్యవసాయ అధికారి కే.త్రినాథస్వామి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకీ రైతులు వ్యవసాయంలో ఎరువులు పురుగుమందులు అధిక మోతాదులో వాడుతున్నారని, దీంతో మానవ ఆరోగ్యం దెబ్బతినడంతో పాటు పర్యావరణానికి కూడా హానివాటిల్లుతుందని అన్నారు. కాబట్టి రైతులకు వీటి గురించి అవగాహన కల్పించడంలో ఉత్పాదక వర్తకులు ముఖ్యపాత్ర పోషించాలని సూచించారు. ఈ డిప్లమా కోర్సులో నాలుగు సంవత్సరముల వ్యవసాయ డిగ్రీ కోర్సులో బోధించు పాఠ్యాంశాలను ఒక సంవత్సరం డిప్లమా కోర్సులో బోధిస్తారని కాబట్టి ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆత్మా డిప్యూటీ ప్రాజక్టు డైరెక్టర్ ఎన్.వెంకటేశ్వర్లు, వ్యవసాయ కళాశాల, నైరా ప్రొఫెసర్ డా.డి.చిన్నం నాయుడు, వ్యవసాయ పరిశోధన స్థానం, రాగోలు హెడ్ డా.పి.ఉదయ బాబు, వ్యవసాయ పరిశోధన స్థానం ఆముదాలవలస హెడ్ డా.జీ.చిట్టిబాబు, కృషి విజ్ఞాన కేంద్రం, ఆముదాలవలస కో-అర్డినేటర్ డా.కె. భాగ్య లక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం ఎ.డి. ఎ టి.భవానీశంకర్, డి.ఆర్.సి. ఎ.డి.ఎ లు కె.కృష్ణారావు, వెంకటరావు, దేశి ట్రైనింగ్ ఫెసిలిటేటర్ పి.బాలకృష్ణ, ఎ.ఒ. భానుప్రియాంక పాల్గొన్నారు.

# బాధితులకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్

**కొత్తూరు, మార్చి 27 (వార్త):** సిరుసువాడ గ్రామానికి చెందిన కొవ్వాడ శ్రీరాములుకు ఇటీవల బ్రెయిన్ డైలాసిస్ చేయడంతో, కంటికి సంభందించిన సమస్యతో బాధపడుతూ వైద్యం చేయించుకునే ఆర్థిక స్థోమత లేకపోవడంతో శాసనసభ్యులు మామిడి గోవిందరావు వద్ద విన్నవించుకోగా ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.1,13,808ల చెక్‌ను మంజూరు చేయించి, బాధితునికి గురువారం అందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్య పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకునే ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఉదారంగా ఆర్థిక సాయం అందించి అండగా నిలుస్తున్నది ఈ ఎన్డీఏ ప్రభుత్వం అని తెలియజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లోతుగడ్డ తులసివరప్రసాద్, కొత్తూరు సర్పంచ్ ప్రతినిధి పడాల లక్ష్మణరావు, మాజీ ఏఎంసి ప్రతినిధి గోగుల వరప్రసాద్‌నాయుడు, ఎంపిటిసి టొంపల తిరుపతి, కార్లేమ్మ సర్పంచ్ యల్.భగవాన్, యల్.జనార్దన్, మాతల గాంధీ, ముగితి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతం



**శ్రీకాకుళం, మార్చి 27(వార్త):** గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన 117 జీవోను రద్దు చేస్తూ ప్రస్తుత ప్రభుత్వం విద్యా వ్యవస్థని బలోపేతం చేసేందుకు నాలుగు విధాలుగా విద్యా విధానాన్ని అమలు చేస్తుందని శ్రీకాకుళం నియోజక వర్గ శాసనసభ్యులు. గొండు శంకర్ తెలిపారు. గార మండలంలోని ఎండిఓ ఆఫీస్ లో ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యా విధానం 4 విధాలుగా ఫౌండేషన్ కోర్సు బేసిక్ ప్రైమరీ, మోడల్ ప్రైమరీ, హై స్కూల్ విద్యా విధానం ద్వారా విద్యా బోధన నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేశారని ఈ తరహా విద్య విధానం వల్ల మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. పాఠశాలలో విద్యాబోధన, విద్యా విధానంలో మార్పు ఈ నాలుగు విధాలుగా జరుగుతాయని ఇది విద్యా విధానంలో మార్పులు తీసుకొస్తుందని తెలిపారు. 117 జీవోద్వారా విద్యా విధానంలో ఎంతో నష్టం జరిగిందని అందువల్ల దాని ప్రభుత్వం రద్దు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి , ఉప విద్యాశాఖ అధికారి, విద్యా కమిటీ సభ్యులు, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండండి

**శ్రీకాకుళం, మార్చి 27(వార్త):** ఆరోగ్యరంగంలో భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనేందుకు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సిద్ధంగా ఉండాలని, దానికి అనుగుణంగా శిక్షణ పొందాలని డీఎంహెచ్‌వో డాక్టర్ టీవీ బాలమురళీకృష్ణ అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో గురువారం స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలకు జరిగిన 'విస్తృత అరోగ్య సేవల విస్తరణ కార్యక్రమం'లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఓరల్ హెల్త్, క్యాన్సర్ మానసిక ఆరోగ్యం, స్త్రీ సంభందిత సంబంధిత వ్యాధులు, వృద్ధాప్య సేవలు, మాతా శిశు సంరక్షణ మొదలగువాటిలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పూర్తి అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఇటువంటి పునఃశ్చరణ శిక్షణ వలన మరింత వృత్తి నైపుణ్యం పెరుగుతుందని అన్నారు. డిపిఎమ్ఓలు డా. రవీంద్ర, వాన సురేష్ కుమార్, మాస్టర్ ట్రైనీలు డా. జీవీ లక్మి, డా.కృష్ణ చైతన్య, డా.ఉషశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## అపరాల కొనుగోలుకు నమోదు ప్రారంభం

**శ్రీకాకుళం, మార్చి 27(వార్త):** జిల్లా వ్యాప్తంగా రబీ 2024-25 సీజను లో అపరాల కొనుగోలుకు నమోదు ప్రక్రియ ప్రారంభించామని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్‌ఖాన్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నాఫెడ్, మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా క్వింటా మినుములకు రూ.7400, క్వింటా పెసలకు రూ. 8682/- గా మద్దతు ధర నిర్ణయించడమైందన్నారు. ది. ఈ - క్రాపు, ఈ - కెవైసి చేయించుకున్న రైతులు తమ ఉత్పత్తులను మద్దతు ధరకు విక్రయించుటకు తమ పరిధిలో గల రైతు భరోసా కేంద్రాలలో పేర్లను నమోదు చేయించుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని రైతు సోదరులందరూ సద్వినియోగ పరచుకోవలసిందిగా జాయింట్ కలెక్టర్ ఒక ప్రకటనలో కోరారు.

## ప్రశాంతంగా ముగిసిన ఏపీపీఎస్సీ పరీక్షలు

**శ్రీకాకుళం, మార్చి 27(వార్త):** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) డిప్యూటీ డిఇఓ పోస్టుల కోసం నిర్వహించిన కంప్యూటర్ ఆధారిత పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా ముగిశాయి. జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు గురువారం సాయంత్రం నరసన్నపేట కోర్ టెక్నాలజీస్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించి, ఆన్‌లైన్‌లో పరీక్ష నిర్వహణ విధానాన్ని పర్యవేక్షించారు. పరీక్షకు 92% హాజరు నమోదు అయ్యిందని, ఎటువంటి సమస్యలు తలెత్తకుండానే పరీక్షలు సజావుగా జరిగినట్లు ఆయన వెల్లడించారు.

## కార్మికుల భద్రతకు చర్యలు తీసుకోవాలి

**శ్రీకాకుళం, మార్చి 27(వార్త):** వేసవి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదై, వడగాల్పులు వీచే అవకాశముందనే రాష్ట్ర ప్రకృతి, విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరికల నేపథ్యంలో దుకాణాలు, సంస్థలు, పరిశ్రమల్లో పనిచేసే కార్మికుల రక్షణకు సంబంధిత యజమానులు తగు చర్యలు తీసు కోవాలని శ్రీకాకుళం జిల్లా ఉపకార్మిక కమీషనర్ కె.అజయ్ కార్తికేయ సూచించారు. ఈమేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. కార్మికులపై ఎండ తీవ్రత ప్రతికూల ప్రభావం పడకుండా చూడాల్సిన బాధ్యత యజమాన్యంపై ఉందన్నారు. కష్టతరమైన పనులు చేసే కార్మికులకు పని వేళలు రీ షెడ్యూలు చేయాలని, మధ్యాహ్నం12 నుంచి సాయంత్రం 4 గంటల వరకు కార్మికులను పనికి దూరముగా ఉంచాలని, ఎండ తీవ్రత తక్కువగా ఉన్న సమయములోనే వారు పనులు చేసేలా చేయాలని సూచించారు. పని ప్రదేశములో నీడ ఉండేలా చూడటము తో పాటు కార్మికులకు అవసరమైన చల్లని సురక్షితమైన తాగునీరు, అత్యవసరమైన ఔషధాలు, ఓఆర్ఎస్ తదితరాలు అందుబాటులో ఉంచాలన్నారు.

## బీమా పరిహారం గడువు 31వరకు పొడిగింపు

**శ్రీకాకుళం, మార్చి 27(వార్త):** జాతీయ డేటా బేస్ ఈ-శ్రమ్ పోర్టల్ నందు రిజిస్టర్ అయి ఈ-శ్రమ్ గుర్తింపు కార్డు కలిగిన అసంఘటిత రంగ కార్మికులు ఎవరైనా ప్రమాదవశాత్తు మరణించినా పూర్తి అంగవైకల్యానికి గురైనా వారి వారసులు పరిహారం కోసం దరఖాస్తు చేసుకొనేందుకు ఎక్స్‌గ్రేషియా క్లెయిమ్ సెటిల్‌మెంట్ సమయాన్ని మార్చి 31,2025 వరకు పొడిగించినట్లు కేంద్ర కార్మిక ఉపాధి శాఖ వారు తెలియజేసినట్లు జిల్లా ఉపకార్మిక కమీషనర్ అజయ్ కార్తికేయ గురువారం ఒక ప్రకటన లోతెలిపారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన శాంతి

కొత్తూరు, మార్చి 27 (వార్త): కురిగాం గ్రామ సర్పంచ్ సీపాన అశోక్ సోదరుడు సాయిరాజ్ ఇటీవల మరణించడంతో గురువారం ఆ కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి పరామర్శించారు. కడుము గ్రామానికి చెందిన బూరాడ బాబురావు భార్య చిన్నమ్మి, బూరాడ జగన్నాథం తల్లి నారాయనమ్మ అనారోగ్యంతో మరణించగా, ఆ కుటుంబాలను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె వెంట కొత్తూరు మండల వైసీపీ కన్వీనర్ గండివలస ఆనంద్, అగతముడి నాగేశ్వరరావు, పారపురం ఎంపీటీసీ వనుము లక్ష్మీనారాయణ ఉన్నారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## గ్రామాల్లో నవోదయం 2.0

**మందస, మార్చి 27(వార్త):** నాటుసారా నిర్మూలించుటకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవోదయం 2.0 కార్యక్రమాన్ని ప్రొహిబిషన్, ఎక్సైజ్ సోంపేట సీఐ కె.బేబీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. పొత్తంగి, సోంపేట మండలంలోని శారదపురంలలో అవగాహన సమావేశాలు నిర్వహించారు. నాటు సారా వల్ల కలిగే అనర్థాలు, నవోదయం 2.0 కార్యక్రమం అవశ్యకతను వివరిస్తూ ఆయా గ్రామాల ప్రజలతో అవగాహన సదస్సులు, గ్రామ సభలను నిర్వహించడం జరిగిందని ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ సోంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.బేబీ తెలిపారు.






## మృతుని కుటుంబానికి బాబా పరామర్శ

**పలాస, మార్చి 27(వార్త):** గొల్ల మాకన్నపల్లి కీ చెందిన కోరాడ మధు (28) అతి చిన్న వయసు లో శివైక్యం అవడం నిజం గా బాధాకరమైన వార్త, ఇటువంటి అన్యాయం యువకునికి జరగడం జీర్ణించుకోలేని విషయం ఆయన ఆత్మ కు శాంతి కలగాలని మకుటుంబ సభ్యులకు దైర్యం ఇవ్వాలని మాజీ పిఏసిఎస్ అధ్యక్షులు, శిరిడి సాయిబాబా వ్యవస్థాపక ట్రస్ట్ చైర్మన్ దువ్వ శ్రీధర్ ( బాబా) సాయిను ప్రార్థిస్తున్నానని చెప్పారు. నా కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని, మీకు ఏ కష్టమొచ్చినా మాకు తెలియజేయాలని కోరారు. ఈయన తోపాటు కూన హేమాచలం, తదితరులుపాల్గొన్నారు.

## డ్రైనేజీలు, సీసీ రోడ్లు పరిశీలన

**శ్రీకాకుళం, మార్చి 27(వార్త):** విశాఖ ఏ కాలనీ ప్రాంతంలో డ్రైనేజీలు, సిసి రోడ్లు ,శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ పరిశీలించారు. అనంతరం స్థానికులకు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీసీ డ్రైన్లు రోడ్లు పనులు సకాలంలో జరిపే విధంగా చర్యలు తీసుకుంటామని, తెలిపారు. కాలనీలో మౌలిక సదుపాయాలు , సిసి రోడ్లు నిర్మాణము లు పూర్తిస్థాయిలో జరిగే విధంగా, అభివృద్ధి కార్యక్రమాలు పై చర్యలు తీసుకుంటామని తెలిపారు. కూటమి ప్రభుత్వ హయాంలో పట్టణ ప్రాంతాలు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, సచివాలయ సిబ్బంది, వార్డు కౌన్సిలర్లు స్థానిక నాయకులు , కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## 10 కిలోల గంజాయితో మహిళ అరెస్టు



**ఇచ్ఛాపురం, మార్చి 27(వార్త):** ఒడిషా రాష్ట్రం అడపంక గ్రామానికి చెందిన రంజు మాలిక్ అనే మహిళ ట్రైన్ ద్వారా హైదరాబాద్‌కి గంజాయి రవాణా చేసే క్రమంలో ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్ దగ్గర ఏక్సైజ్ సి ఐ జీ.వి. రమణ పట్టుకున్నారు. సిబ్బంది విట లేశ్వర రావు, శ్రీనివాస్, ఎన్ఫోర్స్మెంట్ శ్రీకాకుళం టీం తో కలిసి దాడులలో భాగం గా ఒడిషా నుంచి గంజాయి తరలిస్తున్న ఒక మహిళ నీ అరెస్ట్ చేసి 10.3 కేజీల గంజాయి స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. సదరు మహిళకి సరఫరా చేసిన వ్యక్తి మీద కూడా కేసు నమోదు చేశామని, పట్టుబడిన గంజాయి విలువ సుమారు ఇరవై ఐదువేల రూపాయలు ఉంటుందని చెప్పారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**పలాస, మార్చి 27(వార్త):** పరిసరాలు పరిశుభ్రం ఉంచుకోవాలని పలాస మున్సిపల్ కమిషనర్ నడిపేనా రామారావు అన్నారు. పలు వార్డులలో గురువారం ఆయన పర్యటించారు. 17వ వార్డు తిలక్ నగర్లో రోడ్డు స్వీపింగును పరిశీలించి, 31 వ వార్డు పలాస వాసుదేవపేట లో చెత్తను క్లియర్ చేయించారు. 13వ వార్డు పాత బస్టాండ్ లో గార్బేజ్ ను క్లియర్ చేయించారు. 15వ వార్డు నెహ్రూ నగర్ లో డోర్ టు డోర్ కలెక్షన్ను సక్రమంగా జరిగేటట్లు ఆదేశాలిచ్చారు.పలాస 24వ వార్డు ముత్యాలమ్మ కోనేరు ఎదురుగా గల మేజర్ డ్రైన్ లో బాబ్ కార్ట్ తో పూడికలు తీయించారు. తదనంతరం కాశీబుగ్గ పాత బస్టాండ్ రోడ్‌లో గల అన్న క్యాంటీన్‌ను తనిఖీ చేసి, బెనిఫిషియర్స్ కు ఇచ్చిన బ్రేక్ ఫాస్ట్ మెనూలో క్వాలిటీ-క్వాంటిటీ చెక్ చేసి, ప్రభుత్వనిబంధనల మేరకు సరఫరా చేయాలని నిర్వాహకులను ఆదేశించారు.

## పలాస బార్ అసోసియేషన్ ఏకగ్రీవ ఎన్నిక

**పలాస, మార్చి 27(వార్త):** పలాస జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం గురువారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. ప్రస్తుత అధ్యక్షులు విశ్వేశ్వరరావు అధ్యక్షతన, సీనియర్ న్యాయవాది పైల రాజరత్నం నాయు డు (ఎలక్షన్ ఆఫీసర్) ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. మహమ్మద్ ఫయాజ్ అహ్మద్ (ఘని) అధ్యక్షుడిగా, కామేశ్వర పట్నాయక్ ఉపాధ్యక్షుడిగా, బెండి కాళిదాస్ సెక్రటరీగా, అనిల్ రాజ్ జాయింట్ సెక్రటరీగా, వి.రవికుమార్ ట్రెజరర్‌గా, కోత రజినికుమార్ లైబ్రేరియన్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్ని కయ్యారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు పి.ఎల్. నారాయణ, పిండి వెంకట్రావు, లక్కోజి చంద్రశే ఖరరావు, తాండ్ర మురళి, నాగు, శ్యామ్, ప్రభాకర్, హేమకుమార్, బి.రవికుమార్, పైల చిట్టిబాబు, తేజేశ్వరరావు, దేవరాజు పాల్గొన్నారు.



# సిరుసువాడ రహదారికి ఎమ్మెల్యే శంకుస్థాపన

**-ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న మామిడి**

**-ఆ గ్రామస్థుల మూడు దశాబ్దాల కల సాకారం**

**-రెండు కోట్ల వ్యయంతో బీటీ రోడ్ నిర్మాణం**



**కొత్తూరు, మార్చి 27 (వార్త):** కొత్తూరు మండలంలోని సిరుసువాడ గ్రామ రహదారి పూర్తిగా గుంతలమయమై రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగి తరచూ ప్రమాదాలతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవడం జరుగుతునేవుంది. సిరుసువాడ గ్రామ ప్రజల రహదారి కల ఇన్ని సంవత్సరాల పాటు కలగానే మిగిలిపోయింది. అయితే గత సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా గెలిచిన మొదటి ఏడాదిలోనే సిరుసువాడ గ్రామానికి రహదారిని నిర్మిస్తానని మాట ఇచ్చి అనుకున్న విధంగా 2 కోట్లు రూపాయలు నిధులను మంజూరు చేయించి, ఇచ్చిన మాటని నిలబెట్టుకుని గురువారం శంకుస్థాపన చేసి మూడు దశాబ్దాల గ్రామ ప్రజల కలను పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు, అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ మెంబర్ మామిడి గోవిందరావు సాకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ రోజు చాలా ఆనందంగా ఉందని, మీ అందరి సహకారంతోనే నేను ఈరోజు మీ ముందు ఎమ్మెల్యేగా ఉన్నానని,మీ ఆదరాభిమానాలు ఎల్లవేళలా నాపై ఇలానే ఉండాలని అన్నారు. గత పాలకులు మోసపూరిత హామీలు ఇచ్చి గెలిచిన తరువాత విస్మరించి మరలా మభ్య పెట్టేందుకు మీ గ్రామానికి వచ్చినప్పుడు ఐక్యంగా మీరు చూపే పోరాట ప్రతిమ, నిలదీత నాకు ఎంతగానో నచ్చిందని కొనియాడారు. గ్రామంలో ఎటువంటి దీర్ఘకాలిక సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కారం చేస్తానని సిరుసువాడ గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. ఎన్నికల్లో మీకు,మీ గ్రామానికి నేను ఇచ్చిన మాట ప్రకారం మీ గ్రామానికి రహదారిని నిర్మిస్తున్నందుకు చాల ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే ఎంజీఆర్ కి సిరుసువాడ గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలుకుతూ, తమ ఆనందాన్ని వ్యక్తపరుస్తూ, కృతజ్ఞతలను తెలియజేశారు. కార్యక్రమంలో కొత్తూరు మండల వైస్ ఎంపీపీ లోతుగడ్డ తులసీ వరప్రసాద్, కొత్తూరు గ్రామ సర్పంచ్ ప్రతినిధి పడాల లక్ష్మణ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రతినిధి గోగుల వర ప్రసాద్, సిరుసువాడ సర్పంచ్ పోలినాయుడు, ఎంపీటీసీ చెంగల అజయ్, కర్లెమ్మ సర్పంచ్ లోతుగడ్డ భగవాన్,టీడీపీ సీనియర్ నాయకులు మాతల గాంధీ, అగతముడి అరుణ్ కుమార్,అగతముడి మాధవరావు,కొత్తూరు ఎంపీటీసీ ప్రతినిధి టొంపల తిరుపతి రావు,మాజీ ఎంపిటిసి లోతుగడ్డ జనార్దన్, పెద్దిన అమర్నాద్, ముగితి క్రిష్ణ, ఆరుబోలు దశరథ, వావిలిపిల్లి వెంకట రమణ, కొత్తూరు మండలం కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సిరుసువాడ గ్రామ ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## డివిజన్‌లో పనులను పరిశీలించిన సూరిబాబు

**శ్రీకాకుళం, మార్చి 27(వార్త):** శ్రీకాకుళం నగర పాలక సంస్థ పరిధిలోని 31 డివిజన్ సాయినగర్ లో జరుగుతున్న చెరువు పనులను స్థానిక డివిజన్ ఇన్చార్జ్ విభూది సూరిబాబు, కమిషనర్ ప్రసాద్‌తో కలిసి ఈ రోజు ఉదయం పరిశీలన చేశారు. అక్కడ జరుగుతున్న పనులపై ఆరా తీశారు. కమిషనర్‌తో కలిసి పరిశీలించిన సూరిబాబు పనులపై కొన్ని సూచనలు సలహాలను సిబ్బందికి తెలియజేశారు. పనులు వేగవంతంగా జరగాలని, ఎక్కడా నాణ్యతలో రాజీ లేకుండా చూడాలని కమిషనర్‌కు కోరగా, కమిషనర్ స్పందిస్తూ పనుల్లో ఏలాంటి రాజీ లేకుండా చేస్తున్నట్లు, ఈ విషయంలో ఖచ్చితంగా వ్యవహరించాలని సిబ్బందికి ఆదేశించిన ట్లు ఆయన చెప్పారు. కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.

# ప్రకృతి వైపరీత్యాలపై అప్రమత్తంగా ఉండాలి

**- ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ వెంకటలక్ష్మి**




**పలాస, మార్చి 27(వార్త):** పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టరు జె.వెంకటలక్ష్మి అధ్యక్షతన 'ప్రథమచికిత్స, ప్రకృతి వైపరీత్యాలు' పై అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ వరదలు, సునామీలు, భూకంపాలు, గ్లోబల్ వార్మింగ్ మొదలగు వైపరీత్యాలు తీవ్రత అధిక మవుతున్నందున వాటిని ఎదుర్కొనేందుకు అప్రమత్తంగా వుండాలని, ప్రథమచికిత్స వివరాలను ప్రతి విద్యార్థి తాను తెలుసు కోవడమే కాకుండా ఇతరులకు తెలియచేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా. ఇండియన్ క్రాస్9 (ప్రోగ్రామ్ మేనేజర్) ఎన్ 58 (బ్లడ్ బ్యాంకు ఏపీ ఆర్ డి, ఈడబ్ల్యు రిసోర్స్ పర్సన్స్ 50 మంది పాల్గొన్నారు. విద్యార్థులను చైతన్యపరుస్తూ, బ్లడ్ మోటివేషన్,సిపిర్ హార్టక్, రోడ్డు ఆక్సిడెంట్స్, బర్న్స్, విపత్తులపట్ల అసమత్తత తదితరాలు వివరించారు.

ఈ కార్యక్రమంలో కాలేజి రెడ్‌క్రాస్ యూనివ్ కోఆర్డినేటర్ యల్. గణపతిరావు, ఫిషికవ్ డైరెక్టర్ మధు, కామర్స్ అధ్యాప కులు, శ్రీరమాణ, శ్రీనివాస్ పట్నాయక్, ఇతర అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# వార్షిక క్రెడిట్, జీవనోపాధుల ప్రణాళిక రూపొందించాలి

**పలాస, మార్చి 27(వార్త):** రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ ఆదేశాల మేరకు మహిళా స్వయం శక్తి సంఘ సభ్యులందరికీ వార్షిక క్రెడిట్, జీవనోపాదుల ప్రణాళికను తయారు చేసుకోవడానికి అదే సంఘాల నుండి విద్యావంతులై సంఘాల పట్ల అవగాహన, సేవాభావం ఉన్న వారిని ఎన్యుమరేటర్లుగా గుర్తించి వారికి యాప్ వినియోగంపై శిక్షణ ఇవ్వనున్నట్లు డి ఆర్ డి ఏ ంగుళూరు స్పెషల్ ఆఫీసర్ కె ఈశ్వరరావు తెలిపారు. మండల మహిళా సమాఖ్యలో స్పెషల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో జరిగిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి సంఘానికి జియో ఫ్యాన్సింగ్ చేయించి సేర్ప్ వారి ఆదేశాల మేరకు అందరు సభ్యులకు ఫేస్ రికగ్నైజేషన్ యాప్ లో నమోదు చేయించాలని తెలిపారు. ప్రతి సంఘ సభ్యురాలు కుటుంబ ప్రస్తుత ఆదాయ పరిస్థితిని




తెలుసుకోవాలన్నారు. జీవనోపాడుల ప్రణాళిక తయారు చేయుటకు 6 పొదుపు సంఘాల కి ఒక అన్యుమారటర్ కి నియమించి శిక్షణ ఇవ్వడం జరిగినది. మన మండలం వి 182 కి శిక్షణ ఇవ్వాలి ఈ రోజు ఇచ్చామని తెలిపారు. 60 మంది చొప్పున 3 రోజులు శిక్షణ ఇస్తామని వెల్లడించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఏపీఎం కె జాంబవతి, ఎల్ సి చిట్టిబాబుసాహు, అకౌంటెంట్ కళ్యాణి, ఎంఎస్ అధ్యక్షురాలు జి శాంతమ్మ, సి సి ధనలక్ష్మి, ఎస్పి నాగమ్మ,, వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి పరామర్శ



**కొత్తూరు, మార్చి 27(వార్త):** కొత్తూరు మండలంలోని కురిగాం గ్రామ సర్పంచ్ సీపాన అశోక్ సోదరుడు సాయిరాజ్ ఇటీవల మృతి చెందాడు. ఆ కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి గురువారం పరామర్శించారు. అలాగే కడుము గ్రామానికి చెందిన బూరాడ బాబురావు భార్య చిన్నమ్మి, ఇదే గ్రామానికి చెందిన బూరాడ జగన్నాధం తల్లి నారాయణమ్మ అనారోగ్యంతో మరణించారు. వారి నివాసాలకు సైతం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి వెళ్లి ఆయా కుటుంబాలను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె వెంట కొత్తూరు మండల వైసీపీ కన్వీనర్ గండివలస ఆనంద్, అగతముడి నాగేశ్వరరావు, పారాపురం ఎంపీటీసీ వనుము లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

## కార్మికుల భద్రతకు చర్యలు తీసుకోండి

### ఉపకార్మిక శాఖ కమిషనర్ అజయ్ కార్తికేయ

**శ్రీకాకుళం, మార్చి 27(వార్త):** పరిశ్రమల్లో కార్మికుల భద్రతకు చర్యలు తీసుకోవాలని, ఎండలు ఎక్కువగా ఉన్నందున జాగ్రత్తలు పాటించాలని శ్రీకాకుళం జిల్లా ఉపకార్మిక శాఖ కమిషనర్ కె.అజయ్ కార్తికేయ సూచించారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. వివిధ పరిశ్రమలు, సంస్థలు, కర్మాగారాలు, వర్క్ షాప్స్, ఇటుక బట్టి లలో పని చేసే కార్మికులపై ఎండ తీవ్రత ప్రతికూల ప్రభావం పడకుండా చూడాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందన్నారు. కష్టతరమైన పనులు చేసే కార్మికులకు పని వేళలు రీ షెడ్యూలు చేయాలని, మధ్యాహ్నము 12 నుండి సాయంత్రము 4 గంటల వరకు కార్మికులను పనికి దూరంగా ఉంచాలన్నారు. ఎండ తీవ్రత తక్కు వగా ఉన్న సమయంలోనే వారు పనులు చేసేలా చేయాలని సూచించారు. పని ప్రదేశములో నీడ ఉండేలా చూడటంతో పాటు కార్మికులకు అవసరమైన చల్లని సురక్షితమైన తాగు నీరు, అత్యవసరమైన ఔషధాలు, ఓఆర్ఎస్ తదితరములు అందుబాటులో ఉంచాలన్నారు. జాతీయ డేటా బేస్ ఈ-శ్రమ్ పోర్టల్‌లో రిజిస్టర్ అయి ఈ-శ్రమ్ గుర్తింపు కార్డు కలిగిన అసంఘటిత రంగ కార్మికులు ఎవరైనా ప్రమాదవశాత్తు మరణించినా, అంగవైకల్యానికి గురైనా వారి వారసులు పరి హారం కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎక్స్‌గ్రేషియా క్లైయిమ్ సెటిల్ మెంట్ సమయాన్ని ఈనెల 31 వరకూ పొడిగించినట్లు కేంద్ర కార్మిక ఉపాధి శాఖ వారు తెలియజేశారని అజయ్ కార్తికేయ ఒక ప్రకటనలో తెలిపారు.

## అపరాల కొనుగోలుకు పేర్లు నమోదు చేసుకోండి

**శ్రీకాకుళం, మార్చి 27 (వార్త):** జిల్లా వ్యాప్తంగా రబీ 2024-25 సీజనులో అపరాల కొనుగోలుకు నమోదు ప్రక్రియ ప్రారంభించడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ అన్నారు. క్వింటా మినుములకు రూ.7400, క్వింటా పెసలుకు రూ.8682 మద్దతు ధర నిర్ణయించామని తెలిపారు. అపరాలు సాగుచేసి ఈ క్రాప్, ఈకేవైసీ చేయించుకున్న రైతులు తమ ఉత్పత్తులను మద్దతు ధరకు విక్రయించుటకు గాను తమ పరిధిలో గల రైతు భరోసా కేంద్రాలలో పేర్లను నమోదు చేసుకోవాలన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ఆమదాలవలస, మార్చి 27 (వార్త):** పట్టణంలో గల33/11 కె.వి సొట్ట వాని పేట వద్ద గల విద్యుత్ సబ్-స్టేషన్ లో 11 కె.వి ఎఫ్ సి ఐ టౌన్-1 ఫీడర్ పరిదిలో చెట్టు కొమ్మలు తొలగించడానికి, మరమ్మతులు చేస్తున్నందున విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఈఈ పైడి యోగేశ్వరరావు గురువారం ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరుకు పంతులపేట, సొట్టవానిపేట, ఎఫ్ సి ఐ, కె .మన్నయ్య పేట, టీ. మన్నయ్య పేట, తురకపేట, చింతాడ, నందగిరి పేట, సనపలవానిపేట, నాదానపురం గ్రామాలకు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుందన్నారు.

## బలసలరేవు వంతెన నిర్మాణంలో కదలికలు

**ఆమదాలవలస, మార్చి 27 (వార్త):** సంతకవిటి మండలం వాల్తేరు, ఆమదాలవలస మండలం ఇసకలపేట గ్రామాల మధ్య నాగావళి నదిపై 80 కోట్ల వ్యయంతో వంతెన నిర్మాణం జరుగుతున్న విషయం తెలి సిందే. ఈ నిర్మాణ పనులు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నిలిచి పోయాయి. పిల్లర్స్ నిర్మాణం చేపట్టి పనులు నిలిచిపోయాయి. ఎట్టకేలకు ప్రభుత్వం స్పందించడంతో ఆమదాలవలస మండలం ఇసకలపేట గ్రామం వద్ద బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు నిర్మాణం కోసం అధికారులు భూ సేకరణ చేపట్టేం దుకు ముందుకు వచ్చారు. అందులో భాగంగా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ ఖాన్, రెవిన్యూ డివిజనల్ అధికారి సాయి ప్రత్యూష గురువారం వంతెన నిర్మాణం జరిగిన ప్రదేశాన్ని పరిశీలించి అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి తొగరాం, కొత్తవలస రెవిన్యూ గ్రామాల్లో రైతులు వద్ద భూములను సేకరించేందుకు గురువారం పరిశీలన చేపట్టారు. ఈ పరిశీలనలో తహసిల్దార్ ఎస్.రాంబాబు, మండల సర్వేయర్ బి.గోవిందరావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ పి.గోవిందరావు, సచివాలయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## వైసీపీ ఆమదాలవలస మండల అధ్యక్షునిగా 'తమ్మినేని'

**ఆమదాలవలస, మార్చి 27 (వార్త):** వైసీపీ ఆమదాలవలస మండల అధ్యక్షునిగా తొగరాం గ్రామానికి చెందిన తమ్మినేని శ్రీరామ్మూర్తిని నియమిస్తూ ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వం ఉత్తర్వులను జారీ చేసింది. శ్రీరామమూర్తి మూడోసారి మండల పార్టీ అధ్యక్షునిగా ఎంపిక కావడం పట్ల వైసీపీ శ్రేణుల్లో ఆనందం వ్యక్తం అవుతుంది. కార్యకర్తలకు అందుబాటులో ఉండటం, సమావేశాల్లోనూ విపక్షాన్ని తనదైన శైలిలో విమర్శలు చేయడం, పార్టీని ప్రజల మధ్యకు తీసుకెళ్లడంలో శ్రీరామమూర్తి తనదైన శైలిలో ముందుకువెళు తుంటారు. ఆయన పార్టీకి అందించిన సేవలను గుర్తించిన అధిష్టానం మూడవసారి మండల పార్టీ అధ్యక్షునిగా నియమించింది. ఈ సందర్భంగా శ్రీరామమూర్తి మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతను పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామాల్లో కార్యకర్తలకు అండగా నిలిచి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తానన్నారు. మండల అధ్యక్షులుగా పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఉత్తరాంధ్ర ఇంఛార్జి కురసాల కన్నబాబుకు, జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్, పార్లమెంట్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తమ్మినేని సీతారాం, నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్, రాష్ట్ర కార్యదర్శి కిల్లి వెంకటగోపాల సత్యనారాయణకు ధన్యవాదాలు తెలియజేశారు.

# వికాసం వైపు శ్రీకాకుళం

### ❊ సీఎం చంద్రబాబు అభినందించిన అభివృద్ధి పథం ❊ ఆదర్శ అభివృద్ధి మోడల్ - హైలైట్‌గా నిలిచిన సిక్కోలు కలెక్టర్ కార్యాచరణ






**శ్రీకాకుళం, మార్చి 27(వార్త):** శ్రీకాకుళం జిల్లా వేగవంతమైన అభివృద్ధి కోసం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ రూపొందించిన సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రాష్ట్రవ్యాప్తంగా విశేషంగా చర్చనీయాంశమైంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఇటీవల విజయవాడలో జరిగిన జిల్లా అధికారుల సమావేశంలో, ఆయన జిల్లాలో అమలు చేయబోయే అభివృద్ధి చర్యలను వివరిస్తూ, మౌలిక వసతుల విస్తరణ, వ్యవసాయం, పరిశ్రమలు, పర్యాటకం, సంక్షేమ రంగాల్లో వినూత్న మార్గదర్శకాలను ప్రతిపాదించారు.

**వ్యవసాయం నుంచి పారిశ్రామిక రంగం వరకు ప్రగతి ప్రణాళిక:**

కలెక్టర్ రూపొందించిన 2025-26 జిల్లా అభివృద్ధి ప్రణాళిక మేరకు వ్యవసాయం, పశుపోషణ, హార్టికల్చర్, మత్స్యకార రంగాలతో పాటు ఖనిజ త్రవ్వకం, విద్యుత్, రవాణా, బ్యాంకింగ్, సేవా రంగాల్లో సమగ్ర ప్రణాళికలు రూపొందించబడ్డాయి. 10,000 హెక్టార్లలో పంట విస్తరణ, సోలార్ విద్యుత్‌లో 78 మెగావాట్ల అదనపు సామర్థ్యం, మత్స్యరంగంలో 10% ఉత్పత్తి పెరుగుదల, గ్రామీణ, నగర అభివృద్ధి కోసం ఇళ్ల నిర్మాణం, రోడ్ల పునరుద్ధరణ వంటి కీలక కార్యక్రమాలు అమలులోకి రానున్నాయి.

**15శాతం వృద్ధి లక్ష్యంగా..**

2024-25లో 11,606 కోట్ల వ్యవసాయ దిగుబడి, 2025-26లో రూ.13,399 కోట్లకు చేరేందుకు, ఉత్పత్తి రంగం రూ.8,594 కోట్లకు, సేవా రంగం రూ.23,071 కోట్లకు పెరిగేందుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయి. చిన్న రైతులకు ఆధునిక సాంకేతికత, బ్యాంకింగ్, పారిశ్రామిక పెట్టుబడుల ద్వారా ఉద్యోగ అవకాశాల కల్పన, రియల్ ఎస్టేట్ అభివృద్ధికి వేగవంతమైన అనుమతులు వంటి చర్యలు చేపడతామని కలెక్టర్ వెల్లడించారు.

**జిల్లా పురోగతికి ప్రధాన లక్ష్యాలు:**

ఆర్థిక వృద్ధి: పదహారు శాతం స్థూల జిల్లా ఉత్పత్తి పెంపు, పది శాతం వ్యక్తిగత ఆదాయం వృద్ధి.

వ్యవసాయం: పది వేల హెక్టార్లలో పంట విస్తరణ, నూతన సాంకేతిక పద్ధతుల వినియోగం.

పరిశ్రమలు: ఎనిమిది సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల పార్కులు, రూ.150 కోట్లు పెట్టుబడి, పదిహేను వేల ఉద్యోగాలు.

మౌలిక వసతులు: డెబ్బయి ఎనిమిది మెగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి, అరవై ఎనిమిది వేల కుటుంబాలకు తాగునీటి సరఫరా, 4600 కిలోమీటర్ల మేర రహదారి అభివృద్ధి.

పర్యాటకం: శ్రీకూర్మం, అర్శవల్లి దేవాలయాల అభివృద్ధి, మూడు నక్షత్రాల అతిథి గృహ నిర్మాణం, రెండు ఆహారోత్సవాల నిర్వహణ.

సమాజ రక్షణ: ఇరవై అయిదు కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ప్రత్యేక చికిత్స పడకలు, మూడు వేల నిఘా దృశ్య పరికరాలు, పద్దెనిమిది యంత్ర వాయు వీక్షణ పరికరాలు.

ప్రభుత్వ మద్దతుతో వేగంగా ముందుకు..

ఈ ప్రణాళికలను విజయవంతంగా అమలు చేయడానికి జిల్లా కలెక్టర్ ప్రభుత్వం నుండి రూ.47 కోట్లతో రెవిన్యూ శాఖ కార్యాలయాల నిర్మాణం, నరేగా పథకం కింద పెండింగ్ బిల్లుల క్లియరెన్స్‌కు రూ.139 కోట్లు, హౌసింగ్ (హుధూద్ ఇళ్ల) పునర్నిర్మాణానికి రూ.9 కోట్లు అవసరమని ప్రతిపాదించారు. శ్రీకాకుళం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో కెమికల్ ఇంజనీరింగ్ కోర్స్ కి 50 సీట్లు కేటాయించాలి. సాగునీటి కాలువల మరమ్మత్తుల కోసం రూ.20 కోట్లు అవసరం.

**ముఖ్యమంత్రి ప్రశంస:**

జిల్లా కలెక్టర్ స్వప్నిల్ రూపొందించిన ప్రణాళికను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందిస్తూ, "శ్రీకాకుళం అభివృద్ధికి ఇది ఆదర్శ ప్రణాళిక. దీని అమలుతో జిల్లా వేగంగా అభివృద్ధి చెందుతుందని నమ్ముతున్నాను" అని అన్నారు. ఈ ప్రణాళికలు విజయవంతంగా అమలైతే, శ్రీకాకుళం త్వరలోనే ఆంధ్ర ప్రదేశ్‌లో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న జిల్లాగా మారనుంది. ఇది జిల్లా ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలను అందించేందుకు దారి చూపనుంది.

# శ్రీకాకుళం బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా శివప్రసాద్





**శ్రీకాకుళం లీగల్, మార్చి 27(వార్త):** శ్రీకాకుళం బార్ అసోసియేషన్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసింది. అధ్యక్షుడిగా తంగి శివ ప్రసాదరావు గెలుపొందారు. గురువారం ఉదయం నుంచి జిల్లా కోర్టు ఆవరణలో బార్ అసోసి యేషన్ ఎన్నికలు నిర్వహించారు. వైస్ ప్రెసిడెంట్‌గా ఇప్పిలి సీతారాజు, జనరల్ సెక్రటరీగా పిట్ట దామోదర రావు, లేడీ రిప్రజెంటేటివ్‌గా వనజాక్షి గెలుపొందారు. ట్రెజరర్‌గా కొమర శంకరరావు, జాయింట్ సెక్రటరీగా ఎం.భవానీ ప్రసాద్, స్పోర్ట్స్ సెక్రటరీగా త్రిపురాన వరప్రసాద్, లైబ్రరీ సెక్ర టరీగా కె.రమణమూర్తి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా సీనియర్ అడ్వకేట్స్ టి.రాధాకృష్ణ, ఎన్.విజయకుమార్ వ్యవహరించారు.



## ఆమదాలవలస బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా అన్నెపు

**ఆమదాలవలస:** ఆమదాలవలస కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికలు గురువారం నిర్వహించారు. అధ్యక్ష పదవి కోసం న్యాయవాది పైడి వరాహ నరసింహులు, అన్నెపు సత్యనారాయణ పోటీపడ్డారు. గురువారం ఎన్నికలు నిర్వహించగా అధ్యక్షుడిగా అన్నెపు సత్యనారాయణ, సత్యనారాయణకు 6 ఓట్లు మెజార్టీ రావడంతో ఆయన గెలుపొందినట్లు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన సీనియర్ న్యాయవాది సాదు ధనుంజయరావు ప్రకటించారు. అలాగే ఉపాధ్యక్షులుగా బి.లక్ష్మణరావు, కార్యదర్శిగా బగాది గోవిందరావు, సహాయ కార్యదర్శిగా కూన గణపతి రావు ఎన్నుకున్నారు. ఎన్నికైన సభ్యులకు న్యాయవాదులు శుభాకాంక్షలు తెలిపారు.

## సోంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా శైలేంద్ర

సోంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా న్యాయవాది జీఎస్ శైలేంద్రను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కోర్టు ఆవరణలో గురువారం నిర్వహించిన ఎన్నికల్లో ఉపాధ్యక్షుడిగా సిలగాన భాస్క రరావు, కార్యదర్శిగా వజ్జ గోపి, సంయుక్త కార్య దర్శిగా దున్న జోగారావు, కోశాధికారిగా బొడ్డ ధర్మారావును ఎన్నుకున్నారు. వీరికి తోటి న్యాయవాదులు అభినందనలు తెలిపారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546